

బిఆర్ఎస్ నేతల జోక్యం తగదు

సాలూరు : ఎపి పాలనా వ్యవహారాల్లో బిఆర్ఎస్ నేతల జోక్యం తగదని డిప్యూటీ సిఎం రాజన్నదొర అన్నారు. విశాఖ ఉక్కు ప్రయివేటీకరణపై కేంద్రం వెనక్కి తగ్గడంపై ఆయన స్పందించారు. సిఎం జగన్ మోహన్‌రెడ్డి ఢిల్లీ వెళ్లి ప్రధానిని కలిసినప్పుడల్లా విశాఖ ఉక్కును ప్రయివేటీకరణ చేయొద్దని చెప్పారని తెలిపారు. ఆంధ్రాలో అభివృద్ధి లేదని తెలంగాణ మంత్రి హరీష్‌రావు వ్యాఖ్యానించడం అర్థరహితమన్నారు. ఎపిలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రం లోనూ లేవని చెప్పారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వైసిపి మంత్రులు గానీ, ఎమ్మెల్యేలు గానీ మాట్లాడలేదని చెప్పారు. ఏ రాష్ట్ర ప్రయోజనాలను అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు కాపాడుకుంటాయని చెప్పారు. ఉక్కు ప్రయివేటీకరణలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం బిడ్డింగ్‌లో పాల్గొన్నంత మాత్రాన కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గలేదని చెప్పారు. కార్మికుల పోరాటంతో పాటు సిఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రయత్నాల వల్లే ఉక్కు ప్రయివేటీ కరణపై వెనక్కి తగ్గినట్లు చెప్పారు. సమావేశంలో వైసిపి సీనియర్ నాయకులు జర్జాపు సూరిబాబు, సీనియర్ కౌన్సిలర్లు గిరిరఘు గొర్లి వెంకటరమణ పప్పల లక్ష్మణరావు పాల్గొన్నారు.

మోడీని గద్దె దించండి... దేశాన్ని రక్షించండి

సిపిఎం, సిపిఐ ప్రచారభేరి ప్రారంభం ● 30 వరకు సభలు, సమావేశాలు

ప్రజాశక్తి - కలెక్టరేట్

రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి, దేశానికి కార్పొరేటర్లకు అప్పగిస్తూ, ప్రజలపై భారాలు మోపుతున్న ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలంటూ వామపక్షాలు ప్రచారం నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి రోజుం నుంచి ఈనెల 30 వరకు ప్రచారభేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సిపిఎం- సిపిఐ జిల్లా, మండల, పట్టణం కమిటీల ఆధ్వర్యంలో సుందరయ్య భవనం నుంచి ర్యాలీగా వచ్చి కోర్టు సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు, అనంతరం కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గత 9 ఏళ్ల నుంచి పదకం ప్రకారం మత విద్వేషాలు రెచ్చగొట్టడం, రాజ్యాంగాన్ని, లౌకిక తత్వాన్ని విధ్వంసం చేయడం, కార్పొరేటర్ల దేశంగా మార్చడం, మోడీ చేస్తున్న దుర్మార్గాలను ప్రశ్నించే వారిని నిర్బంధాలు, కేసులు పెట్టడం వంటి కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. దేశ సంపదను అదానీకి అమ్మేయడం, దేశాన్ని అప్పుల్లో ముంచారన్నారు. మన దేశ పరిస్థితి ధనిక దేశం పేద ప్రజలు అన్నట్లుగా మార్చారని విమర్శించారు. కోట్లాదిమంది ప్రజలు పెరుగుతున్న ధరలు భరించలేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లోకి వెళ్తున్నారనీ, మోడీ అనుసరిస్తున్న నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా జిల్లాలోని 15మండలాల్లో పెద్ద ఎత్తున ప్రచార సభలు, సమావేశాలు ముగింపు సభలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు, సహాయ కార్యదర్శి తోట జీవ, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ అశోక్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.మన్మధ రావు, వి.ఇందిర, జిల్లా కమిటీ సభ్యులు రెడ్డి శ్రీదేవి, జి.వెంకటరమణ, పట్టణ కమిటీ సభ్యులు బంకురు సూరిబాబు పి. రాజశేఖర్, సిపిఐ జిల్లా సమితి నాయకులు సూరయ్య, కూరంగి గోపి, నాయుడు ,దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

పాలకొండ రూరల్: మండలం వెలగవాడలో డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సిపిఎం నాయకులు పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం బిజెపి విధానాలకు వ్యతిరేకంగా వెలగవాడలో పాదయాత్ర చేపట్టి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.తిరుపతిరావు, మండల కన్వీనర్ డి.రమణారావు మాట్లాడుతూ ప్రజలంతా ఉద్యమాలలో భాగస్వాములు కావాలని, మోడీని గద్దె దిపండని, దేశాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు డి. దుర్గారావు, ఎ.లక్ష్మణరావు, కె.రాము, డి .పట్టాభి, ఎం. వీరంనాయుడు స్థానికులు పాల్గొన్నారు.

కురుపాం : స్థానిక రావాడ కూడలి వద్ద శుక్రవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు లేసి నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ గిరిజన హక్కులను కాలరాస్తూ, 1/70 చట్టాన్ని ఎత్తివేయాలని శుక్రవారం నుంచి ఈ నెల 24 వరకు గ్రామాల్లో మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రచారం ఉంటుందని, 25న గుమ్మలక్ష్మీపురంలో సభ ఉంటుందని, పెద్ద ఎత్తున వ్యవసాయ, కార్మిక, రైతులు, గిరిజన యువత, నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



పార్వతీపురం : ప్రచార భేరీని ఉద్దేశించి మాట్లాడుతున్నసిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు

బలిజిపేట : మండలంలోని సిపిఎం సీనియర్ నాయకులు వంజరాపు సత్యంనాయుడు ఆధ్వర్యాన అంబేద్కర్ జయంతత్సోవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు వై.మన్మధరావు మాట్లాడుతూ ఏప్రిల్ 14 నుండి 30 వరకు సిపిఎం .సిపిఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతులు, కార్మికులు, మహిళలకు నష్టం కలిగించే బిజెపి వ్యతిరేకి విధానాలకు నిరసనగా ప్రచార ర్యాలీలు సభలు జరుగుతాయని తెలిపారు. ఇందులో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు చిప్పడ సుబ్బయ్య, జె.వెంకట్రావు, సన్యాసి, భాస్కరరావు, మధు, వెంకటరమణ, ప్రజాసంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.


గుమ్మలక్ష్మీపురం: బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి చైతన్యపరిచేందుకు ఈనెల 14 నుంచి 30 వరకు ప్రచార భేరి నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోలక అవినాష్ తెలిపారు. ఎల్విన్‌పేటలో ప్రచారభేరి నిర్వహించారు. ప్రజా సంక్షేమం, రాజ్యాంగ విలువలు కాపాడాలంటే మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఆసన్నమైంది అన్నారు. కార్యక్రమం లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మండంగి రమణ, మండల నాయకులు బిడ్డిక శంకరరావు సన్యాసరావు, మోహన్ రావు,కే గౌరీశ్వరరావు, అడిత్తు తదితరులు ఉన్నారు.

సీతానగరం : రాజ్యాంగ పరిరక్షణకు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు సిపిఎం ఆధ్వర్యాన ప్రచార భేరి మండలంలో శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు మాట్లాడారు. అనంతరం హనుమాన్ కూడలి సెంటర్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జి.వెంకటరమణ, బి.అప్పారావు సిహెచ్.కృష్ణ, వి. రామలక్ష్మి, ఆర్ రాము, యాళ్ల ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

సాలూరు: బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాల నుంచి దేశాన్ని కాపాడేందుకు ప్రజలను చైతన్య పరచడానికే ప్రచార భేరి కార్యక్రమాన్ని చేపట్టినట్లు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎన్వై నాయుడు చెప్పారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రచారభేరిని సిపిఎం,సిపిఐ పార్టీ లు ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం బంగారమ్మపేటలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వరుణ్, భాస్కరరావు, పాల్గొన్నారు.

కొమరాడ : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పుకొట్టాలని సిపిఎం నాయకులు కొల్లి సాంబమూర్తి పిలుపునిచ్చారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు అర్పించారు. బిజెపి నిరంకుశ ప్రజా వ్యతిరేక విధానాలపై గోడ పత్రికలు విడుదల చేశారు. అనంతరం కొమరాడ నుంచి అంటివలస వరకూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం నాయకులు ఎ.ఉపేంద్ర, వ్యవసాయ కార్మికసంఘంనాయకులు రెడ్డి శివ నాయుడు, గిరిజన సంఘం నాయకులు హెచ్.లక్ష్ము, నరేష్, గంగరాజు, సిఐటియు నాయకులు చిన్నంనాయుడు, రైతులు గౌరు నాయుడు, పోలినాయుడు, శ్రీను, భగత్‌నాయుడు, అప్పలస్వామి, లక్ష్మణరావు, చిన్నంనాయుడు, తాతబాబు, శ్రీరాములు, స్వామినాయుడు పాల్గొన్నారు.

సాలూరు రూరల్ : మండలంలోని చంద్రప్పవలసలో అంబేద్కర్ విగ్రహానికి కుల వ్యవక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు మర్రి శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రచార కార్యక్రమం దేవిబుచ్చింపేటలో నిర్వహించారు. కార్యక్రమంలో గరుగు భాస్కరరావు, రాంబాబు, పుట్ట మహేష్, రాజాని రవి తదితరులు పాల్గొన్నారు.







సాలూరులో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు ఎన్వై నాయుడు; బలిజిపేటలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు; గుమ్మలక్ష్మీపురంలో ప్రచారం చేస్తున్న సిపిఎం, గిరిజన సంఘం నాయకులు



అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న డిప్యూటీ సిఎం రాజన్నదొర

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

ప్రజాశక్తి - సాలూరు

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిప్యూటీ సిఎం పి.రాజన్నదొర అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన తన నివాసంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అంతకుముందు పెదహరిజనపేటలో దళిత సంఘాల నాయకులు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపర్చిన రిజర్వేషన్ సౌకర్యాన్ని ఉపయోగించుకుని ఎంతోమంది తనలాంటి వారు అత్యున్నత పదవులను అలంకరించారని చెప్పారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ మాజీ అధ్యక్షుడు జర్జాపు సూరిబాబు, జగనన్న సచివాలయాల కన్వీనర్ గిరిరఘు, కౌన్సిలర్లు గొర్లి వెంకటరమణ పప్పల లక్ష్మణరావు , పాచిపెంట మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎం.మధుసూధనరావు పాల్గొన్నారు.

అంబేద్కర్ బాట అనుసరణీయం - జెసి

పార్వతీపురం : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గొప్ప స్ఫూర్తి ప్రదాత అని జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. అంబేద్కర్ బాట అనుసరణీయమని, అతని అడుగుజాడల్లో యువత నడవాలని ఆయన పిలుపునిచ్చారు. ఐటిడిఎ గిరిమిత్ర సమావేశ మందిరంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారతరత్న బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు శుక్ర వారం ఘనంగా జరిగాయి. జాయింట్ కలెక్టర్ ఆనంద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించారన్నారు. మొట్ట మొదటి న్యాయశాఖ మంత్రిగా ఆస్తిలో మహిళలకు హక్కు కల్పించారని, కార్మికులకు పని వేళలు తగ్గించడంతో పాటు ఉద్యోగ భద్రత ఇచ్చారని తెలిపారు. అంబేద్కర్ కోరుకున్న సమాజంలో ఇంకా సామాజిక, ఆర్థిక సమానత్వం అందరికీ రావాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. డిపిఆర్ఒ ఎల్.రమేష్ మాట్లాడుతూ సమాజంలో అనుకూల పరిస్థితులు లేని సమయంలోనే అనేక అవాంతరాలు ఎదురైనా అంబేద్కర్ కష్టపడి చదివారని, ప్రపంచంలోనే అత్యంత ప్రభావశీలురైన వ్యక్తుల్లో ఒకరిగా నిలిచారని అన్నారు. అప్పటి పరిస్థితులు ప్రస్తుతం లేవని, అనేక సౌకర్యాలు ఉన్నాయని వాటిని వినియోగించుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ఎస్.సి, ఎస్.టి ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు సామల సింహాచలం మాట్లాడుతూ అంబేద్కర్ యుగపురుషుడు అన్నారు. విద్య అత్యావశ్యకం అన్నారు. అనంతరం డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న పి.నీలిమ, కొమరాడ కేజిబివి విద్యార్థి సామల అఖిల అంబేద్కర్‌పై ఆంగ్లంలో ప్రసంగించి ఆకట్టుకున్నారు. కొమరాడ కేజిబివి విద్యార్థులు ఏమైపోయే వాళ్లమో అంబేద్కర్ లేకుంటే ... అనే గీతంను ఆలపించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అంతకముందు జిల్లా ఆసుపత్రి సమీపంలో గల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే అలజంగి జోగారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ కె.హేమలత, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి (పూ.అ.బా) పి.శశిధర్ కుమార్, డెప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డి.వి.రమణ, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కార్యాలయ సూపరింటెండెంట్ భగీరథ రావు తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన డిప్యూటీ సిఎం



అంబేద్కర్ నివాళులర్పిస్తున్న జెసి ఆనంద్



అంబేద్కర్ జీవిత చరిత్రపై నృత్యరూపకం ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

కోవిడ్ పరీక్షలు పెంచాలి

పార్వతీపురం, : జిల్లాల్లో కోవిడ్ పరీక్షలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె.ఎస్.జవహర్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శుక్ర వారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రక్త హీనత నివారణకు క్షేత్రస్థాయి గ్రామ, వార్డు సిబ్బంది సేవలను ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. రోజుకు కనీసం ఐదు వేల వరకు కోవిడ్ పరీక్షలు చేయాలని సూచించారు. జ్వరంతో బాధపడుతున్న వారికి పరీక్షలు చేయాలని ఆయన అన్నారు. ప్రతి జిల్లాలో కనీసం రెండు వందల పరీక్షలు చేయాలని ఆదేశించారు. మాస్క్ లను ధరించడంపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన అన్నారు. సిడి, ఎన్ సిడి సర్వేలో వచ్చిన హైపర్ టెన్షన్, మధుమేహం తదితర కేసులపై ఫ్యామిలీ డాక్టరు వైద్య శిబిరాలలో దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలను అప్రమత్తం చేసే చర్యలు చేపట్టాలని అన్నారు. పాఠశాలల్లో, ఉపాధి హామీ ప్రదేశాల్లో తాగు నీటి ఏర్పాట్లు ఉండాలని ఆయన సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, ఐటిడిఎ పిఒ సి.విష్ణు చరణ్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

రాజ్యాంగంపై పాలకుల దాడి

- **ప్రభుత్వ రంగం ఉంటేనే రిజర్వేషన్లు**
- **యుటిఎఫ్ సదస్సులో వెంకటేశ్వర్లు, ఎంవిఎస్ శర్మ**

ప్రజాశక్తి -కలెక్టరేట్

రాజ్యాంగంపై ప్రమాణం చేసి గద్దెనెక్కుతున్న పాలకులు అదే రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక లయిన్సు కళ్యాణ మండపంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ విజయ్ కుమార్ అధ్యక్షతన 'రాజ్యాంగం-సామాజిక న్యాయం- విద్య' అనే అంశంపై సదస్సు జరిగింది. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎంవిఎస్ శర్మ మాట్లాడుతూ మన దేశంలో నాయకులు అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు తప్ప రాజ్యాంగ స్ఫూర్తిని అమలు చేయడం లేదన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా నేడు ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయని, ప్రతి రంగంలోనూ ప్రైవేటీకరణ అంశాన్ని సమర్థిస్తూ, ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన పరిశ్రమలను ప్రైవేటీకరణ చేయడంతో రిజర్వేషన్లు, తద్వారా ఉద్యోగం ఉపాధి అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. ఇటువంటి చర్యలన్నీ రాజ్యాంగానికి విరుద్ధమని అన్నారు. రాజ్యాంగాన్ని ప్రస్తుత కాలానికి అనుకూలంగా సవరించాలంటే ప్రజాస్వామ్య పద్ధతిలో సవరించాలి తప్పితే ప్రజల హక్కులను, స్వేచ్ఛను హరించి వారి జీవనానికి ఇబ్బంది కలిగే పద్ధతిలో వ్యవహరించకూడదని అన్నారు. దేశంలో ఆర్థిక సమానత్వం కల్పించాలి తప్ప కేవలం రాజకీయ సమానత్వం వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదని అన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజల మధ్య ఆర్థిక వ్యత్యాసాలు పెరిగిపోతుంటే సామాజిక న్యాయం ఏ విధంగా సాధించగలమని ప్రశ్నించారు.రాజ్యాంగం ప్రకారం విద్య ఉపాధి అవకాశాలు అందరికీ కల్పించాల న్నారు. రాజ్యాంగం పట్ల విస్తృత అవగాహన కలిగిస్తేనే ప్రజలందరిలో చైతన్యం కలిగి ప్రజలు తమ హక్కులను కాపాడుకోగలుగుతారని అన్నారు.యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజంలోని అన్ని కులాలకు రాజకీయ, సామాజిక, విద్య, ఉపాధి అన్ని రంగాల్లో సమాన న్యాయం జరిగేలా చేయడమే సామాజిక న్యాయమని అన్నారు. పరిశ్రమలు, సంస్థలు ప్రభుత్వ ఆధీనంలో ఉంటేనే రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు అమలు చేయడం జరుగుతుందని, ప్రైవేట్ పరమైన సంస్థల్లో రిజర్వేషన్లకు చోటు లేదని అన్నారు. నేటి ప్రభుత్వాలు రిజర్వేషన్లను లేకుండా చేసేందుకే అన్ని ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నాయని అన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు తోట రమేష్ మాట్లాడుతూ నేటి ప్రభుత్వాలు హక్కులను హరించి, పోరాటం చేసే వారిపై నిర్బంధాలను ప్రయోగించి రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్నాయని అన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మురళి మోహన్ రావు మాట్లాడుతూ విద్యా రంగం ప్రభుత్వ ఆధీనంలో ఉంటేనే బడుగు బలహీన వర్గాలు అందరికీ విద్య అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రముఖ కవి రచయిత గంట్యాడ గౌరు నాయుడు మాట్లాడుతూ రాజ్యాంగంపై దాడి జరిగితే ప్రశ్నించి పోరాడాలన్నారు. ప్రశ్నించిన వారిపై నిర్బంధాలు చేయడం రాజ్యాంగ నికి విరుద్ధమని అన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు భాస్కరరావు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు అశోక్, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు గంట జ్యోతి, జెవివి నాయకులు మహేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి యామ్మల మన్మధరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు

ఘనంగా అగ్నిమాపక వారోత్సవాలు

ప్రజాశక్తి -పాలకొండ రూరల్

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా స్థానిక అగ్నిమాపక కేంద్రంలో శుక్రవారం ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ ముఖ్య అతిథిగా పాల్గొని బ్యానర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. గత ఏడాది 37 అగ్ని ప్రమాద పిలుపులు, నాలుగు రెస్కు కాల్స్ అందగా అగ్ని ప్రమాదములో 5 గురి వ్యక్తుల ప్రాణాలను కాపాడామని, సుమారు రూ.1,03,90,000 విలువైన ఆస్తిని కాపాడమని అగ్నిమాపక అధికారి జె.సర్వేశ్వరరావు తెలిపారు. తొలుత గతేడాది దేశంలో వివిధ ప్రాంతాల్లో అగ్నిమాపక శాఖలో విధి నిర్వహణలో అశువులు బాసిన వారికి నివాళ్లు అర్పించారు. అలాగే ఈ వారం రోజులు పలు కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో అగ్నిప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

పార్వతీపురం: అగ్నిమాపక వారోత్సవాలను ఆర్‌డిఒ కె.హేమలత ప్రారంభించారు. అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన పెంచుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఎస్.ఎఫ్. ఓ యు. సుధాకర రావు, సిబ్బంది ఎ.రమేష్, బి. ప్రసాద రావు, ఎల్. మోహన్ కుమార్, ఎం.చిన్నయ్య, పి.జి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.



విధినిర్వహణలో అమరులైన వారికి నివాళ్లు అర్పిస్తున్న సబ్‌కలెక్టర్, సిబ్బంది

ఎండలు బాబోయ్..!

ప్రజాశక్తి - సీతంపేట

మండంలో గత వారం రోజులుగా రోజురోజుకు ఎండలు ముదురుతున్నాయి. భానుడు తన ప్రతాపం చూపడంతో ప్రయాణికులు, పాదచారులు, వృద్ధులు, చిన్నారులు ఎండలకు బెంబేలెత్తిపోతున్నారు. ఏజెన్సీలో ఇప్పటికే 40 డిగ్రీల ఉష్ణోగ్రత పైగానే ఎండలో పెరిగాయి. దీంతో రహదారులు నిర్మానుషంగా మారాయి. ఎండలకు భయపడి ప్రజలు ఉదయం ఏడు నుండి 10గంట ల్లోపే మార్కెటింగ్ చేస్తున్నారు. సాయంత్రం 4.30గంటల నుంచి 9గంటల వరకు మార్కెటింగ్ చేస్తున్నారు. ఈ సమయంలో ఇంట్లోనూ, తోటల్లో నీడల్లో సేద తీరుతున్నారు. ఉదయం 6 గంటల నుంచి ఎండ ప్రారంభమై సాయంత్రం నాలుగున్నర గంటల తీవ్రంగా కాస్తుంది. ఉపాధి పనికి, కూలీ పనికి వెళ్లేవారు ఉదయాన్నే 10గంటల్లోపు పని ముగించుకొని వస్తే బాగుంటుందని వైద్యులు చెప్తున్నారు. లేకుంటే వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని చెప్తున్నారు. అంతేకాక ఎండలు తీవ్రంగా ఉండడంతో రహదారులు నిర్మానుష్యంగా మారాయి. రోడ్డుపైకి ప్రజలు సాయంత్రం నాలుగు గంటల తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. అంతేకాక ఎండ తీవ్రతకు గొంతెండుతుంది. ఈ సమయంలో ఎక్కువగా తాగునీరు, మజ్జిగ, పెరుగన్నం, బొప్పాయి, కర్బూజా, చెరుకు రసం తీసుకుంటే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

కానరాని చలివేంద్రాలు

గతంలో ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాల్లోనూ, ప్రభుత్వ కార్యాలయాల్లో చలివేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసేంది. ప్రస్తుతం ఏజెన్సీలో ఏవీ కానరావడంలేదు. ముందస్తుగానే ఈ కేంద్రాల ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకునేవారు. లేకుంటే దాతలు ముందుకు వచ్చేవారు.. మరోపక్క ఎండల తీవ్రత తట్టుకోలేక మూగ జీవాలు చెట్ల నీడకు పరుగెడుతున్నాయి.

నిర్మానుష్యమైన రహదారులు



ఎండలకు నిర్మానుష్యమైన సీతంపేట ప్రధాన రహదారి

నేత్ర శస్త్రచికిత్సలకు వృద్ధుల ఎంపిక

కురుపాం : కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల సచివాలయ పరిధిలో గల గ్రామాల్లో ఇంత వరకూ నిర్వహించిన వైఎస్‌ఆర్ అవ్వాతాత కంటి వెలుగు నేత్ర పరీక్షలు నిర్వహించారు. కేటరాక్ట్ (అంతర కుసుమం), బేరిజయం (కొయ్యకండ) ఉన్న 45 మందికి శుక్రవారం పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలిస్తున్నట్లు మన్యం జిల్లా నేత్ర వైద్య అధికారి డాక్టర్ నగేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరందరికీ ఉచిత రవాణా, వసతి, భోజనం, కళ్లజోళ్లు, మందులు సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కంటి వైద్య సహాయకులు రోజా, మాలిక, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


చిన్నారులకు నగదు, బియ్యం అందజేస్తున్న ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

చిన్నారుల కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

కురుపాం : మండలంలోని నీలకంఠాపురం పంచాయతీ పెద్దగూడలో ఇటీవల ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన ఇద్దరు చిన్నారుల కుటుంబాలకు శుక్రవారం ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఓదార్చి అన్ని విధాల కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చి బాధ్యత కుటుంబాలకు రూ.500నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎ.మన్మధరావు, ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పిటిసి గొర్లె సుజాత, వైసిపి వాణిజ్య విభాగాల జిల్లా అధ్యక్షులు అంధవరపు కోటేశ్వరరావు, మండల కన్వీనర్ ఐ.గౌరీ శంకర్, వైస్ ఎంపిపిలు ఇన్నారావు, రంగారావు, ఎంపిటిసిలు జి.విద్యారాణి, రాజేశ్వరి, మాజీ ఎంపిపి అనిమా ఇందిరా కుమారి, వైసిపి నాయకులు షేక్ నూరేళ్ల, ఐ.రామకృష్ణ, ఎ.శ్రీధర్ రాయపల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.


శిథిలావస్థలో ఉన్న గోదాను పరిశీలిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

ఆశ్రమ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించండి

కొమరాడ : ఐటిడిఎ పరిధిలో గల గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఉలిపిరి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఉన్నత ఆశ్రమ పాఠశాలను ఎస్‌ఎఫ్‌ఐ మండల అధ్యక్షులు పురుషోత్తంతో కలిసి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉలిపిరి బాలికల స్కూల్ హాస్టల్ ఆయినప్పటికీ అక్కడ ప్రహరీగోడ లేకపోవడంతో పాఠశాల లోపలికి పాములు వస్తున్నాయని అన్నారు. ఐదు రోజుల క్రితమే స్కూల్లోనికి పాము చొరబడిందనట్టు విద్యార్థులు చెప్పారన్నారు. ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని వీరిగదంలో తొందరగా ప్రహరీ గోడ కట్టాలి అన్నారు. అలాగే ప్రహరీగోడలు కూడా శిథిలావస్థలో ఉన్నాయన్నారు. తక్షణమే అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. వీరి పరిశీలనలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు సింహాచలం ఉన్నారు.



నవధాన్యాల సాగుపై అవగాహన కల్పిస్తున్న క్లస్టర్ కో-ఆర్డినేటర్

నవధాన్యాల సాగు బహుబాగు

కురుపాం : నవధాన్యాలు సాగు చేయడం వల్ల నేల తల్లికి బహు బాగుగా ఉంటుందని మండివలస క్లస్టర్ కోఆర్డినేటర్ కె.భూషణరావు అన్నారు. శుక్రవారం మండివలస క్లస్టర్ పరిధిలో గల సీతంపేట గ్రామ రైతులకు, మహిళలకు నవధాన్యాల సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాలు, పప్పు దినుసులు, ఆకుకూరలు ద్రవ్యాలు, పచ్చి రొట్టలు, కూరగాయలు, ఆకుకూరలు లాంటి సుమారు 30 రకాల విత్తనాలు వరి పంటకు ముందుగా నేలను చదును చేసి ఐది వేసినట్లయితే 42 రోజుల్లో మొక్క వస్తుందని వరి పంట వేసేటప్పుడు ఇవి దున్నుకొని వరిని వేసుకోవచ్చని తెలిపారు. వరితో పాటు ఇవి అదనపు ఆదాయం వస్తు భూమికి సారవంతమైన పోషకాలు అందిస్తాయని కావున ప్రతి రైతు నవధాన్యాలను సాగు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రసాద్, రోజమ్మ, నాగేశ్వరరావు, గౌరమ్మ, జానకి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్ బీమా అందజేత

కురుపాం : మండలంలోని గుమ్మిడిగూడకు చెందిన బీసాక మాధవరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా నామినీ అయిన ఆయన కుమార్తె అర్జునకు రూ.10వేలు తక్షణ బీమా సహాయాన్ని శుక్రవారం వైసిపి జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షులు శెట్టి నాగేశ్వరరావు, స్థానిక సర్పంచ్ శెట్టి సురేష్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ బీమా పథకం కింద ప్రభుత్వం లబ్ధిదారులకు బీమా త్వరగా వచ్చేలా ఏర్పాట్లు చేస్తూ కుటుంబ సభ్యులను అన్ని విధాలా ఆదుకుంటామని అన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.


మాతుమూరులో ర్యాలీ చేస్తున్న టిడిపి నాయకులు

చంద్రబాబుతోనే సంక్షేమం : సంధ్యారాణి

పాచిపెంట : చంద్రబాబుతోనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు పేదలకు అందుతాయని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ జి.సంధ్యారాణి అన్నారు. మండలంలోని మాతుమూరులో టిడిపి మండలశాఖ అధ్యక్షుడు ముఖీ సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. తొలుత గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రోడ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని చెప్పి ఈ ప్రభుత్వం మోసం చేసిందని తెలిపారు. కొన్ని మంజూరైన ఇళ్లకు బిల్లులు మంజూరు చేయలేదని తెలిపారు. అనంతరం సంధ్యారాణి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఉపాధికి గండి కొట్టిందన్నారు. ఇలాంటి ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి ప్రజలు రానున్న ఎన్నికల్లో ఓడించి గట్టి బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాంచాలి సర్పంచ్ జి.యుగంధర్, చల్లా కనకారావు, పల్లెడ వెంకటరమణ, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి ఇంటింటి ప్రచారం

భామిని: మండలంలోని సోలికిరి, బాలేరులో మండల సచివాలయాల కన్వీనర్ కొత్తకోట చంద్రశేఖర్, ఎంపిటిసి పాలక శ్రీహరి ఆధ్వర్యంలో జగనన్నే మా నమ్మకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటి వెళ్లి ప్రస్తుత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుతున్నాయని, గతంలో ఈ పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు. ఇటువంటి ప్రభుత్వం మళ్లీ రావాలని ప్రజలకు తెలిపి, కరపత్రాలు, స్టిక్కర్లు ప్రతి ఇంటా అతికించారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు కొత్తకోట ఆంజనేయులు, మెడిబోయిన చలపతి రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాడవాడలా అంబేద్కర్ జయంతి



అంబేద్కర్ చిత్ర పటం వద్ద నివాళ్లు అర్పిస్తున్న డిఆర్‌ఒ

బాబా సాహెబ్ బిఆర్ అంబేద్కర్ 132 జయంతోత్సవాలు జిల్లాలోని అన్ని గ్రామాల్లోనూ, మండలాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ రచనలో అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. అంతేకాక దేశంలో నెలకొన్న అసమానతలను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన కృషిని గుర్తు చేశారు.

కలెక్టరేట్: బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాత అని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలను డిఆర్‌ఒ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయసాధనకు అంకితభావంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సి విభాగం పర్యవేక్షకులు శ్రీరామ మూర్తి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

పార్వతీపురం టౌన్ : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ జె.రామ అప్పలనాయుడు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికులు స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రధాన రహదారి గుండా ర్యాలీగా వెళ్లి ఇందిరా కాలనీ జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో మామిడి శివ, చీపురుపల్లి సింహాచలం, శంకర్, రవి, నిర్మల, రాజేష్, మల్లేష్, శ్రీను, అంతరపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

పాలకొండ: ఆల్ ఇండియా దళిత రైట్స్ ఫొరం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతోత్సవం జరిగింది. ముఖ్య అతిథులుగా సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, డిఎస్‌పి జివి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని, ఆయన రాసిన రాజ్యాంగమే దేశానికి దిక్సూచి అని భారతీయులు ఈరోజు ఈ పరిస్థితుల్లో ఉండడానికి గల కారణమే అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు ఎద్దు లిల్లీ పుష్పనాదం, బత్తిని మోహన్, ఎమ్మల సతీష్, భర త్ భూషణ్, గురుబిల్లి రవికుమార్, పాలకొండ, సీతంపేట రెవెన్యూ అధికారులు బుచ్చియ్య, ఎంపిడిఒ త్రినాధ్, సిఐ మురళీధర్, దళిత యువసేన సభ్యులు సురేష్, రమేష్, సుధాకర్, అనిల్, భోగి విశ్వేశ్వరరావు, పలువురు సర్పంచులు, ఉపేంద్ర, రామకష్ణ ఏపీ ఎన్జీవో నాయకులు, సాంఘిక సంక్షేమ శాఖ ఉద్యోగులు పలువురు పాల్గొన్నారు. అలాగే మండలంలోని యాలాం జంక్షన్ పరిధిలో అంబేద్కర్ విగ్రహానికి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, కిమిడి కళావెంకటరావు పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జ్ నిమ్మక జయకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు పల్లా కొండబాబు, ఎఎంసి మాజీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, నగరపంచాయతీ, మండలం అధ్యక్షులు గంటా సంతోష్ కుమార్, గండి రామినాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షులు సురవన్న సుందరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాచిపెంట : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బి.ప్రమీల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి పాచిపెంట వీరంనాయుడు (చిన్నబాబు), మండల అధ్యక్షులు గొట్టాపు ముత్యాలునాయుడు, సీనియర్ నాయకులుసలాది అప్పల నాయడు, వైస్ ఎంపిపి రవీంద్ర పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సీతంపేట : స్థానిక ఐటిడిఎ ఆవరణలో అంబేద్కర్ చిత్రపటానికి అధికారులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీతంపేట ప్రధాన కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జై భీమ్ నినాదాలు చేశారు. అలాగే స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ కొండపల్లి సత్యం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. స్థానిక ఏరియా ఆసుపత్రి సమీపాన గల అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘం నాయకులు గేదెలు చిరంజీవి పూలమాలవేసి నివాళులర్పించారు. భారతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో అంబేద్కర్ విగ్రహానికి ప్రిన్సిపాల్ సంకూర్ నవీన్ పూల మానేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎపిఒ రోసిరెడ్డి, ఒఎస్‌డి (ఎడ్యుకేషన్) యుగంధర్, సిడిపిఒ రంగలక్ష్మి, డిడి సెక్షన్ సూపరింటెంట్ దేశ్, గురుకులం సెల్ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు, ఎఎంవో కోటిబాబు, జీసీడీవో రాములమ్మ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని చిన్నగారపాడులో వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేదక్కర్ జయంతి నిర్వహించారు. గోరపాడు, మోహనకాలనీ, థంబన్న కాలనీ, జరడకాలనీ, చిన్న గోరపాడు నుంచి 45 మంది మహిళా సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. కార్యక్రమంలో వెలుగు అసోసియేషన్ కార్యదర్శి సంజీవరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వీరఘట్టం: మండలంలోని చలివేంద్ర పంచాయతీ బూరుగలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ పాల్గొన్నారు. అలాగే నీలానగరంలో కూడా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. తలవరంలో సర్పంచ్ సిస్టు మధుసూదనరావు, వీరఘట్టంలో ఎంపిపి డి.వెంకటరమణ నాయుడు, కంబరలో జనసేన నాయకులు వజ్రగడ జానీ, ఎం.పుండరీకం తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

గుమ్మలక్ష్మీపురం : మండలంలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుమ్మలక్ష్మీపురంలోని గిరిజన సంఘం కార్యాలయంలో సిపిఎం, గిరిజన సంఘం, సిఐటియు నాయకులు కోలక అవినాష్, మండంగి రమణ, కె.గౌరీశ్వరరావు అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి టిడిపి కురుపాం నియోజకవర్గం ఇంచార్జి తోయక జగదీశ్వరి, నాయకులు బిడ్డిక పద్మావతి, మాజీ ఎంపిటిసి జె.సునీత, పిఆర్‌టియు మండల అధ్యక్షులు హరిగోపాల్, జనరల్ సెక్రటరీ శంకరరావు, మీడియా ఇంచార్జ్ నాయుడు, చైతన్య కిరణాలు రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలక దేవానంద్ పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మూలిగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సామల సింహాచలం విగ్రహానికి నివాళ్లు అర్పించారు. మండలంలోని దిగువ మండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాలక దేవానంద్, సర్పంచ్ బిడ్డిక హైమావతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పార్వతీపురం రూరల్ : మండలంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు కృష్ణపల్లిలోని, తాళ్లబురిడిలో టిడిపి అరకు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకట నాయుడు స్థానిక నాయకులు బేత లక్ష్మణరావు, మధుసూదన్ శ్రీధర్ తదితరులు నివాళులర్పించారు. డి.కె పట్నంలో మాజీ ఎంపిటిసి, సర్పంచ్ సీదరపు ఎర్రపుదొర, జి.గౌరు నాయుడు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం, పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు తాడంగి సాయిబాబు, కార్యదర్శి పాలక రంజిత్ కుమార్, ఉర్లక నాగార్జున, వాటక ప్రశాంత్, గోపాలశెట్టి గణపతి, పువ్వల ఆనంద్ పాల్గొన్నారు.



పాలకొండ: సభలో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్

సాలూరురూరల్ : అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో గల ఆయన విగ్రహానికి వైస్ ఎంపిపి రెడ్డి సురేష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపిడివో కార్యాలయ సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు

పోలీసు స్టేషన్‌లో..

సాలూరు: బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ లో టౌన్ సిఐ సిహెచ్.శ్రీనివాసరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టౌన్ ఎస్‌ఐ నారాయణ రావు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

భామిని : అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు భామినిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యావేత్తలు, యువత అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, కేక్ కట్ చేశారు. ఎంపిపి ప్రతినిధి తోట సింహాచలం, వైస్ ఎంపిపి బోనగడ్డి ధర్మారావు, జెడ్‌పిటిసి బొడ్డేపల్లి ప్రసాదరావు, వైసిపి నాయకులు డిప్యూటీ తహసీల్దార్ శేఖరం, ఎంపిడిఒ జి.కృష్ణారావు, గేదెల మోహన్, అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపల్ విజయ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం : స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పలు రాజకీయ పార్టీల నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. తహశీల్దార్ ఎంవి రమణ, ఎస్సై కె.నీలకంఠం, టిడిపి నాయకులు కె.తిరుపతిరావు, ఆర్.వేణుగోపాల్ నాయుడు, పెద బోగిలి సర్పంచ్ జొన్నాడ తేరేజమ్మ, చిన్న భోగిలిలో జడ్పిటిసి ఎం బాబ్జి, ఎంపిపి బి.రమణమ్మ, శ్రీరాములు నాయుడు, ఎస్సీ కమిషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.జయమణి, జోగింపేట లో జనసేన నాయకులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించి అర్పించారు.

జియ్యమ్మవలస : మండలంలోని చినమేరంగిలో ఎమ్మెల్యే పి.పుష్పశ్రీవాణి తన క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ార్యక్రమంలో వైఎస్‌ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బలిజిపేటలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

బలిజిపేట : బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని బలిజిపేటలో జనసేన పార్వతీపురం నియోజకవర్గం నాయకులు పాలూరు బాబు, అక్కవరపు మోహన్‌రావు మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి ఘన నివాళ్లు అర్పించారు. బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి అంబేద్కర్ అని కొనియాడారు. ఎండల తీవ్ర ఎక్కువగా ఉన్న దృష్ట్యా ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో దోహదపడతాయన్నారు. మరికొన్ని చోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేసేందుకు జనసేన సైనికుల ద్వారా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జన సైనికులు. ప్రజలు పాల్గొన్నారు.


మజ్జిగను అందజేస్తున్న జనసేన నియోజకవర్గ నాయకులు మోహనరావు

సమస్యల పరిష్కారం కోరుతూ
అంబేద్కర్ విగ్రహానికి విఆర్‌ఎల వినతి

ప్రజాశక్తి- పార్వతీపురం రూరల్

గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పార్వతీపురంలో ఆయన విగ్రహానికి రెవెన్యూ సహాయకులు వినతి పత్రం అందించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు గరుగుబిల్లి ఈశ్వరరావు, కార్యదర్శి జి.కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు తమ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఇంత వరకు పరిష్కరించలేదన్నారు. ఫేస్ యాప్, నూతన పద్ధతిని పెట్టి చదువురాని విఆర్‌ఎలను ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. ఎక్కువమంది విఆర్‌ఎలకు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకునే సామర్థ్యం లేదని, కావున ఫేషియల్ యాప్‌ను రద్దుచేసి వయసు పైబడిన వారు పిల్లలకు నామినీలుగా పనిచేస్తున్న వారిని విఆర్‌ఎలుగా రిక్రూట్ చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26వేలు, అర్హులైన వారికి అటెండర్, వాచ్మెన్, కంప్యూటర్ ఆపరేటర్, పదోన్నతులు కల్పించి కొత్తగా ప్రవేశపెట్టిన జీవో 104 రద్దు చేసి ఇంటర్ విద్యార్హతపై విఆర్‌ఎలకు ప్రమోషన్ కల్పించి, ఇతర సమస్యలు పరిష్కరించాలని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ గ్రామంలో అనేక పనులు చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తెస్తున్నటువంటి గ్రామ సేవకులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన సిఎం నేటికీ ఆ హామీ అమలు చేయకపోగా, విఆర్‌ఎల ఉద్యమాలపై నిర్బంధం ప్రయోగించడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా విఆర్‌ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి గొర్ల వెంకటరమణ, సుదర్శన శ్రీను, సాంబ, పుష్ప, రాజారావు, వలసమ్మ తదితరులు పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహానికి వినతిని అందజేస్తున్న విఆర్‌ఎలు

పాలకొండ: ఎపి గ్రామ రెవెన్యూ సహాయక సంఘం పాలకొండ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం యాలం జంక్షన్లో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. మా విన్నపాలు మీరైనా వినండి గౌరవనీయులైన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని కోరారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు, గ్రామ రెవెన్యూ సహాయ సంఘం జిల్లా సహాయక కార్యదర్శి నల్లబారిక గోపి మాట్లాడారు. కార్యక్రమంలో విఆర్‌ఎలు ఎన్.లక్ష్మణరావు, ఎం.శ్రీనివాసరావు, ఆర్.గుణప్రసాద్, బి.రామయ్య, సిఐటియు కార్యదర్శి కె.రాము పాల్గొన్నారు.


పలు గ్రామాల్లో సభలు

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని పలు గ్రామాల్లో రాజ్యాంగ చట్టబద్ధ గ్రామసభలను నిర్వహించినట్లు ఇఒపిఆర్‌డి కెకె వర్మ తెలిపారు. మండలంలోని సూరంపేట గ్రామపంచాయతీలో చట్టబద్ధ గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ముందుగా గ్రామ సభలు నిర్వహించి ఆర్థిక వనరుల సేకరణ, అనంతరం గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. విద్య, వైద్యం, వివిధ రంగాల్లో ముందుగా ఉండేలా చూడాలన్నారు. ఈ గ్రామ సభలు చట్టబద్ధమైన అన్నారు. కాశీపేట, రంగంపేట, లక్ష్మీపురం తదితర గ్రామాల్లో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ గ్రామ సభలకు ఆయా గ్రామ సర్పంచులు. ఎంపీటీసీలు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన 25 మంది ఉపాధ్యాయులు

కురుపాం : 1998 డిఎస్సీ ద్వారా కురుపాం మండలానికి నియమితమైన 25మంది ఉపాధ్యాయులు శుక్రవారం విధుల్లో చేరినట్లు ఎంఇఒ ఎన్.సత్యనారాయణ తెలిపారు. 29 మందికి గానూ 25 మంది విధుల్లో చేరాలని, దీంతో మండలంలో కొంతమేరకు ఉపాధ్యాయుల కొరత తీరి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి అవకాశాలు ఉన్నాయని అన్నారు.


విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జోగారావు

అంబేద్కర్ విగ్రహావిష్కరణ

పార్వతీపురం టౌన్ : పట్టణంలోని నందమూరి తారకరామా కాలనీ కూడలిలో ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు శుక్రవారం ఆవిష్కరించారు. తొలుత 13వ వార్డు కూడలి వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బి.గౌరీశ్వరి, వైస్‌చైర్మన్లు కొండపల్లి రుక్మిణి, ఇండుపూరు గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, ఎంపిపి మజ్జి శోభారాణి, జెడ్పీటీసీ బలగ రేవతమ్మ, మండల పార్టీ అధ్యక్షులు బి.రమేష్, ఎఎంసి చైర్‌పర్సన్ ఎం.భాగ్యశ్రీ, వైస్ చైర్మన్ వి.శంకర్రావు, వైస్ ఎంపిపి సిద్ధ జగన్నాధరావు, కౌన్సిలర్లు, సర్పంచ్లు, ఎంపిటిసి సభ్యులు, వైసిపి నాయకులు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం

36 మంది దాతల రక్తదానం

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో అంబేద్కర్ అభిమానులు, పలు ప్రజా సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సంయుక్తంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో 36 మంది రక్తదాతలు తమ రక్తాన్ని బ్లడ్ బ్యాంకుకు దానం చేశారు. ఆర్‌డబ్ల్యుఎస్ కురుపాం సబ్‌డివిజన్ డిఇఇ కె.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆరుగురు ఇంజనీరింగ్ శాఖ ఉద్యోగులతో పాటు, తాడికొండ పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ బుద్దేశ్వరరావు, ఎల్విన్ పేట సర్పంచ్ ఆర్. చైతన్య స్రవంతి, తదితరులు తమ రక్తాన్ని అందించారు. కార్యక్రమంలో ఎంపిపి కె.దీనమయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంవత్సరంలో కనీసం రెండుసార్లు అయినా తమ రక్తాన్ని బ్లడ్ బ్యాంకులకు దానం చేస్తే ఎంతో మంది క్షతగాత్రులకు, ఆపదలో ఉన్న రోగులకు ఉపయోగపడుతుందని అన్నారు. రక్తదానం చేయడం వల్ల వ్యక్తుల ఆరోగ్యం సక్రమంగా ఉండడంతో పాటు ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడంలో అపోహలు మాని ప్రాణ హానిలో ఉన్న రోగులకు సహాయం చేసే వారవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎస్.సాల్మన్‌రాజు, ఇఒపిఆర్‌డి జగదీష్ కుమార్, జెఎసి నాయకులు ఎన్.కృష్ణ బాబు, వైద్యులు జగన్, గుడివాడ ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న ఎల్విన్‌పేట సర్పంచ్ చైతన్య స్రవంతి

వెల్‌నెస్ కేంద్రాల సేవలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి- పార్వతీపురం రూరల్

వెల్‌నెస్ కేంద్రాల ద్వారా అందిస్తున్న వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డి ఐ ఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్నెస్ కేంద్రాల్లో హెల్త్ మేళా కార్యక్రమంలో భాగంగా అడ్డాపుశీల, కృష్ణపల్లి హెల్త్ వెల్నెస్ కేంద్రాలను శుక్రవారం ఆయన సందర్శించారు. వైద్య సిబ్బంది నిర్వహించిన హెల్త్ మేళాలో రక్తపరీక్షలు, ఆరోగ్య తనిఖీల పరికరాలు, మందులు, ఇతర డయాగ్నోస్టిక్స్ పరిశీలించారు. అలాగే వైద్య సిబ్బంది నిర్వహించిన పరీక్షలను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యారోగ్య శాఖ సూచనల మేరకు ప్రతి నెలా 14న హెల్త్ వెల్నెస్ కేంద్రాల్లో ఆయుష్మాన్ భారత్ హెల్త్ మేళా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. హెల్త్ వెల్నెస్ కేంద్రాల్లో అందుబాటులో ఉండే వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. 15 రకాల పరీక్షలు, 27 రకాల మందులు, 12 రకాల వైద్య సేవలు, టెలి కన్సల్టేషన్ ద్వారా స్పెషలిస్ట్ వైద్యం అందుబాటులో ఉన్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిఐఒ జగన్మోహనరావు కోరారు. కార్యక్రమంలో సర్పంచులు పి.పోలమ్మ, బి.రామినాయుడు, సూపర్ వైజర్లు శంకర రావు, జయగౌడ్, సిహెచ్‌ఒలు శ్రావణి, శ్రీదేవి, ఎఎన్‌ఎంలు శాంతి, నిర్మల, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



ఆయుష్మాన్‌భారత్‌పై అవగాహన కల్పిస్తున్న డిఐఒ జగన్మోహన్

నేరాలు ఘోరాలు

పోక్సో కేసు నిందితుడు జువెనైల్ హోమ్‌కు తరలింపు

ప్రజాశక్తి -గుమ్మలక్ష్మీపురం

మండలంలోని ఎల్విన్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో పోక్సో కేసు నమోదైంది. వివరాల్లోకి వెళ్తే... మండలం లోని ఓ గిరిజన గ్రామానికి చెందిన మైనర్ బాలిక అనారోగ్యంతో రెండు రోజుల క్రితం పార్వతీపురం జిల్లా కేంద్ర ఆసుపత్రిలో చేరింది. అక్కడ వైద్యులు అందించిన సమాచారం మేరకు ఎల్విన్‌పేట పోలీసులు పూర్తి వివరాలు సేకరించారు. ఈ మైనర్ బాలికకు కురుపాం మండలానికి చెందిన ఓ మైనర్ బాలుని కారణంగా ఈ పరిస్థితి వచ్చిందని అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. నిందితుడు 17ఏళ్ల వయసు కలిగిన వాడు కావడంతో కేసు నమోదు చేసి విశాఖపట్నంలోని జువెనైల్ హెూం కు తరలించారు. కేసును పార్వతీపురం దిశ డిఎస్పి హర్షిత, ఎల్విన్ పేట సిఐ పి. సత్యనారాయణ, ఎస్సై షణ్ముఖరావు దర్యాప్తు చేశారు.

పేకాట రాయుళ్లు అరెస్ట్

ప్రజాశక్తి - జియమ్మవలస

మండలంలోని కుదమ సమీపాన గురువారం రాత్రి పేకాట ఆడుతున్న ఏడుగురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నట్లు చిన్న మేరంగి ఎస్సై జి.కళాధర్ తెలిపారు. వీరి నుంచి రూ.40,170 స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.